
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 13 ఏప్రిల్ 2025 8 పేజీలు





# రామ లక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్‌కి...

## - మార్మోగిన ఆలయాలు
## - ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు

సూర్య వేల్పూర్

వేల్పూర్ మండలంలోని శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. ప్రతి గ్రామ గ్రామాన అంజన్న స్వామి భక్తులు భజన కీర్తనలతో హోరెత్తించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని చందూరంతో అలంకరించి ప్రత్యేక పూజలను బ్రాహ్మణోత్తములు నిర్వహించారు. దీంతో పాటుగా ప్రతి గ్రామంలోని స్వామివారికి నిష్టతో 41 రోజులపాటు దీక్ష స్వీకరించిన స్వాములు స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ప్రతి గ్రామంలో హనుమాన్ మందిరాలు జనాలతో కిటకిటలాడి గ్రామాల్లోని యువకులు స్వామివారి జెండాలను పట్టుకొని గ్రామంలో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి హిందూ సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను చేశారు. రాములోరి అత్యంత ప్రీతిపాత్రుడైన అంజన్న స్వామి నీ తరించడం పూర్వజన్మ సుకృతం అని భక్తులు అన్నారు. (మిగతా 2లో)







# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## - కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి
## - ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపీఎస్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపీఎస్, పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు, రికార్డులను పరిశీలించారు .అంతకుముందు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి సుంకరి శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ , ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ లు పూల మొక్కను బహుకరించి ఘన స్వాగతం , పలికారు అనంతరం జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ,కు పోలీసులు గౌరవ వందనం అందజేశారు, అనంతరం జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపీఎస్ పోలీస్ స్టేషన్ చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలను, పరిశీలించారు, డీఎస్పీ సుంకరి శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ల తో మాట్లాడారు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల మీద కన్నెసి ఉంచాలని, రౌడీ షీటర్ ల పై దృష్టి సారించాలని సూచించారు పలు సూచనలు చేశారు,



అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , పోలీస్ స్టేషన్లోని, రిసెప్షన్ కౌంటర్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను కూడా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు డి.ఎస్.పి శ్రీనివాసరావుతో తెలిపారు. ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ , ఎస్సై ల తోముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ (మిగతా 2లో)

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ రాజేష్ చంద్ర నెల రోజుల్లోనే జిల్లాలో సుడిగాలి పర్యటన నిర్వహించి అన్ని పోలీస్ స్టేషన్లను తనిఖీలు నిర్వహించి అందులో భాగంగా శనివారం రోజున ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పియం. రాజేష్ చంద్ర, శనివారంనాడు కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను






జిల్లా ఎస్పి శ్రీ రాజేష్ చంద్ర, ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ మరియు యస్ఐలు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. ముఖ్యముగా ఈ రోజు ఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేసినారు. పోలీస్ స్టేషన్ నందలి సి సి కేమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తం లో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ఇబ్బందులు కలిగిస్తే తన దృష్టికి తీసుకురావాలి

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సూర్య-నవీపేట్**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రైస్ మిల్లర్లు ఇబ్బందులు కలిగిస్తే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సొసైటీ సిబ్బందికి సూచించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవీపేట్, నాగేపూర్, నిజాంపూర్, నాళేశ్వర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఆరబోసిన ధాన్యాన్ని డిసిఓ శ్రీనివాసరావు తో



కలిసి పరిశీలించారు. రైతులకు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లారీలు, రైస్ మిల్లర్స్ లు ఇబ్బందులు కలిగిస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సొసైటీ సిబ్బంది కొనుగోలు అనంతరం వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు సకాలంలో డబ్బులు వచ్చే విధంగా చూడాలని సూచించారు. రైతులు తాలు, తప్ప లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు. రిజిస్టర్, ట్రక్ షీట్స్, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. అనంతరం తుంగిని హనుమాన్, నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓలు రమేష్, మహేష్, రమేష్, ఏఈఓ వినోద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రామదండు ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం రామదండు ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్రను స్థానిక సిద్దిరామేశ్వర ఆలయ కమాన్ నుండి ప్రారంభించారు. అందంగా అలంకరించిన వాహనంపై హనుమాన్ చిత్రపటాన్ని పెట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామదండు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక జండా కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని సదాశివ నగరం మండలంలోని కుప్రియల్ గ్రామంలో శనివారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక జండా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కుల సంఘాల ఆధ్వర్యంలో జండా పోటీలు లునిర్వహించారు. అనంతరం రెడ్డి కులాసంఘాల వారీగా జెండాను పోటీపడిజెండా ను అధిరోహించారు. జెండా పైకి ఎక్కిన దేవుపల్లి లింగారెడ్డి జెండా ఎక్కి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గ్రామ గ్రామస్తులందరూ అభినందనలు తెలియజేశారు. అనంతరము హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సంఘాల గ్రామస్తులు ఇతర కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### -ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు,అన్న సంతర్పణం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చన హెూమం,నిర్వహించి మొక్కులు తీర్చు కున్నారు.శనివారం హనుమాన్ జయంతి పురస్క రించుకొని మండలంలోని మోతే, నల్లమడుగు, భవానిపేట్,శెట్పల్లి,పోల్కంపేట్, పోతాయిపల్లి, కోమటిపల్లి, కన్నాపూర్, పర్మల్లా, బానాపూర్ శెట్పల్లి, సంగారెడ్డి, లింగంపల్లి,రాంపల్లి, ఐలాపూర్, లింగంపేట చింతల హనుమాన్ ఆలయం, జండగల్లి హనుమాన్ ఆలయం, చిన్న గుడి హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంగన్న గారి భాస్కర్ గౌడ్,బుర్ర నారగౌడ్, సంగాన్నగారి రవిగౌడ్ పిట్ల రాజు, దూరిశెట్టి అశోక్, బొల్లు ప్రసాద్, చింతల రాజు,దత్తు,ప్రసాద్ గౌడ్, జక్షాని రవి కుమార్ గుప్తా, ప్రదీప్, రమేష్,మధు,కొత్త దుర్గయ్య,సురేష్,లతో పాటు తదితరులు ఉన్నారు

## వైభవంగా హనుమంతుని జన్మదిన వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని, శనివారం మండలంలోని అన్ని గ్రామాల లో హనుమాన్ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో సాయంత్రం హనుమాన్ విజయ యాత్రలు నిర్వహించారు. భక్తుల కోసం ఆలయాల ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉచిత వాటర్ ట్యాంకును ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లిలో(35 వ వార్డులో) ఉచిత వాటర్ ట్యాంకర్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వార్డులో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని 35వ వార్డు బిజెపి ఇంచార్జి రాజు పాటిల్ దృష్టికి కాలనీ ప్రజలు తీసుకురాగా వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేశారు. ట్యాంకర్ ను ఏర్పాటు చేయడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, 35వ వార్డు ఇంచార్జ్ రాజుపాటిల్ , 10వ ఇంచార్జ్ రవీందర్, 12 వ వార్డు ఇంచార్జ రజినీకాంత్ నాయకులు, కార్యకర్తలు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఓ నెగిటివ్ రక్త అందజేత

### - రక్తదాతలు..ప్రాణదాతలే

#### - ఐవిఎఫ్ సేవాదళ్ రా ష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ (38)కి ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రంలో లభించక పోవడంతో మాచారెడ్డి మండలం లచ్చపేట్ కు చెందిన భూస రాజు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్ విఎం వైద్యశాల ఒంటిమామిడి కి వెళ్లి 10 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచినందుకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేస్తూ ఎక్కడ ఎవరికి రక్తం అవసరం ఉన్న స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న రక్తదాత రాజు చేస్తున్న కృషి అభినందనీయమని,యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రాణదాతలు కావాలని అన్నారు.

## రామ లక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్‌కి...

(మొదటి పేజి తరువాయి)

ధైర్యానికి ప్రతీకగా నమ్మకానికి పెట్టుబడిగా ఆంజనేయస్వామిని ప్రతిరూపంగా తీసుకోవచ్చు అనేది ప్రజల నమ్మకం. స్వామివారిని జిల్లేడు మాలలతో అలంకరించి తమలపాకులతో తమదైన రీతిలో సమర్పించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి పూజలను నిర్వహించారు. అంతేకాకుండా గ్రామమంతా కాషాయ జెండాలతో స్వామి దీక్ష తీసుకున్న స్వాములు ధరించే దుస్తులు కాషాయమయంతో స్వర్ణ శోభితంగా ఉత్సవాలను నిర్వహించారు. రాములోరి కి నమ్మిన బంటు ఆంజనేయుడైతే ఆంజనేయుడికి నమ్మిన బంటుగా అంజన్న స్వాములు తమ ప్రత్యేకతలను కనబరిచారు. ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నడిబొడ్డున వెలసి గ్రామానికి ఒక దిక్సూచిగా పీడపిశాచాల నుంచి కాపాడే విధంగా సమస్యలను ఎదుర్కొంటున్న వారికి ఒక ధైర్యవంతుడిగా ఆంజనేయ స్వామిని ఆరాధ్య దైవంగా కొలువ కొలవడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ వారు ఆలయాలను ముస్తాబు చేసి కార్యక్రమాలను నిర్వహించడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వామి వారి వేడుకలను ముగింపు చేశారు. రాత్రివేళ రాత్రివేళ గ్రామంలోని ఊరేగింపుగా స్వామి వారి ప్రతిమ నుంచి జైశ్రీరామ్ అంటూ నినాదాలతో నిర్వహించి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, ప్రముఖులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్వాములు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను నిర్వహించారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి.

(మొదటి పేజి తరువాయి)

నందు పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగాఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ మ్యాప్ గురించి తెలుసుకొని పలు, సూచనలు చేసినారు. పోలీస్ స్టేషన్ లో సి సి కేమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తం లో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా డి.ఎస్.పి సుంకరి శ్రీనివాసరావు,కు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్య క్రమంలో డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డి , తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నర్సింగ్ రావుకు పౌర జర్నలిస్ట్ (సీనియర్)గ పురస్కారం

**సూర్య బాల్కొండ**



తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ద్వారా పౌర (సీనియర్) జర్నలిస్ట్ విభాగంలో ప్రతిష్టాత్మక అవార్డు ను సుప్రీం కోర్ట్ 48వ ప్రాధాన న్యాయ మూర్తి ఎస్. వి రమణచే అతున్నత పురాష్కారాన్ని విజయవాడ లోని తుమ్ముల పల్లి కలాక్షేత్రం లో బ్రాహ్మరౌతు నర్సింగ్ రావు, మణెమ్మ మానే రావుకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ శ్రీ ఆర్యా,క్షత్రియ సంఘం విజయవాడ సంఘం బాద్యులు త్రినాథ్, సూర్య నారాయన,గంగాధర్ మధు నర్సింగ్ రావుని సన్మానించారు. అవార్డు రావడానికి ముఖ్య కారణం నిజామాబాద్ జిల్లా అల్లకోండ (బాల్కొండ ) పురాతన ఖిల్లా , ప్రభుత్వ భూముల కబ్జాలపై బాల్కొండ నియోజక వర్గం లోని ప్రజా సమస్యలను అనేక కథనాలు వ్రాస్తూ "విజన్ ఆంధ్ర" దిన పత్రికల్లో ప్రచురిస్తూ న్నందున ఈ అవార్డు రావడం విశేషం. పైగా ప్రజల్లో సీనియర్ జర్నలిస్టుగా మంచి గుర్తింపు సంపాదించు కున్నారు. ఇది ఇలా ఉండగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి సంవత్సరం ప్రఖ్యాతిగాంచిన వారందరికీ ఉగాది పురస్కారాలను అందజేస్తుంది. ఇందులో భాగంగా 2024 - 25 సంవత్సరానికి గాను అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించిన వారిలో తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ (పౌర)విభాగంలో అవార్డు రావడం విశేషం. నర్సింగ్ రావు కరోనా కాలంలో నెల రోజుల పాటు జాతీయ రహదారిన వెళ్లే బాటసారులకు చపాతి, అన్నం పొట్లాలు పంపిణి చేశారు. అంతే కాకుండా నర్సింగ్ రావుకు గతంలో ఐ. ఏ. ఎస్. ఎన్. సి. సి. (ఆర్మీ) ఐ. పి. ఎస్. ఉన్నత అధికారుల ద్వారా సన్మానాలు చేయడం విషశం.

## – పలువురి హర్షం

మా విజన్ ఆంధ్ర దిన పత్రికలో పనిచేరుస్తున్న సీనియర్ జర్నలిస్ట్ బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు (బాల్కొండ) అవార్డు రావడం హోర్శించ దగిందని విజన్ ఆంధ్ర దిన పత్రిక ఎడిటర్ నరేందర్, స్టేట్ కో ఆర్డినేటర్ మహేష్ కుమార్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంయుక్త రాష్ట్రాల నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజషన్, దక్షిణ ఆసియ మైత్రి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోతె రమాగౌడ్, చేర్మన్ వి. సత్యా గౌడు, ఆంధ్ర ప్రదేశ్ శ్రీ ఆర్యా,క్షత్రియ సంఘం విజయవాడ సంఘం బాద్యులు త్రినాథ్,సూర్య నారాయన, గంగాధర్,మధు, రాష్ట్ర అధ్యక్షులు గణేష్,సంఘ బాద్యులు నాగరాజు,చెంద్ర శేఖర్, "అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శులు డాక్టర్.పవన్ కుమార్, సంతోష్ కుమార్, బి. జె. పి. బాల్కొండ అధ్యక్షులు అంబటి నవీన్ మరియు బి. జె. వై.యం కార్యవర్గ సభ్యులు, మరియు బాల్కొండ నియోజక వర్గాల యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు రాజ్ గణేష్, బాల్కొండ లోని పలు యువజన సంఘాలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ నేను నిత్యం ఆరాధించే శ్రీ నిమిషంబ దేవి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆశీర్వా దంతో నేను ప్రజా పక్షాన పోరాటానికి తగిన గుర్తింపును ఇచ్చిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు మరియు రాష్ట్ర కమిటీ కార్యవర్గసనికి కృతజ్ఞతలు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు కృతజ్ఞత్సలు తెలియజేసారు.

## – అవార్డు రాజులకే అంకితం

నేను అల్లకొండ ఖిల్లా భూముల్ని కాపాదు కోనేదుకు చేస్తున్న న్యాయపోరాటానికి గుర్తింపు లభించినందుకు ఈ అవార్డును పూర్వపు అల్ల కొండ ఖిల్లా రాజులైన "అల్లయ్య, కొండయ్య" బాల్కొండ ప్రజానికానికి అంకిత మిస్తున్నాను అనీ నర్సింగ్ రావు వివరించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

**సూర్య -బాన్సువాడ**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. జయంతి నిపురస్కరించుకుని శనివారం ఉదయాన్నే పాటిమీది హనుమాన్ మందిరం వద్ద వేడుకలు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ్ పాటి మీది హనుమాన్ మందిరం వద్ద స్వామివారికి చంద్రం పెట్టి అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి ఆంజ నేయ స్వామికి నైవేద్యాలు, తీర్థ ప్రసాదాలు సమర్పించి భజన కీర్తనలతో జండాను ప్రతిష్టించారు. అనంతరం హనుమాన్ స్వాములు మాణిక ప్రభు భజన మండలి వారు గ్రామ పెద్దలు భజనలు చేస్తు ఆంజనేయస్వామిని ఊరేగింపుగా గ్రామ ప్రదక్షిణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటర మణరావు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంజా గౌడ్, ముత్యం సత్యనారాయణ, అర్జున్ గౌడ్, శ్రీధర్ రావు, పం మేశ్, దత్త గౌడ్, లక్ష్మణ్,శ్రీనివాస్,పర్వారెడ్డి,భూషణం, దత్తు సేటు, యమ గంగాధర్, సాయిలు, అనేగం సూరి, భజన మండలి బృందం, హనుమాన్ స్వాములు గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సూర్య రెంజల్**



మండలంలోని బోర్గం శివారులో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కథనం మేరకు వివరాలకు వెళితే... బోర్గం శివారులోని పంట పొలాల్లో సుమారు 50 నుండి 55 సంవత్సరాల వయసు లోపు గల వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు తెల్లని చోక్క, తెల్లని లుంగీ, చామన ఛాయా, 5.7 ఎత్తు ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే రెంజల్ పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

# బట్టాపూర్‌లో సిసి రోడ్ల పనులు ప్రారంభం

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిలా ఏర్గట్ల మండ లంలోని బట్టాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిదు లతొ మంజూరైన సీసీ రోడ్డు పనులను ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు కరీం కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. సిసి రోడ్లు సాంక్షన్ చేయించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు బట్టాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. సిసి రోడ్లు రావడం వలన కాలనీవాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మల్లేష్, జితేందర్,నజీర్, నందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవం వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా గ్రామా లలో శనివారం మహావీర్ హనుమాన్ జన్మోత్సవం వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. ఉదయం నుండి గ్రామాలలోని ఆలయాలలో, శివా రులో ఉన్నటువంటి హనుమాన్ ఆలయాలలో హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, తీరొక్క పూలతో అలంకరణ చేసి వేద పండితుల మంత్రోచ్చరణలతో పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. రెంజల్ వీర హనుమాన్ స్వామి వారికి 111 రకాల నైవేద్యా ల ను సమర్పించారు. అనంతరం హనుమాన్ ఆలయాల వద్ద హనుమాన్ స్వాములకు భిక్షను ఏర్పాటు చేపట్టారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదన్న కర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ నిర్వాకులు, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, హనుమాన్ స్వాములు, మహిళలు, భక్తులు, యువతీ,యువకులు పాల్గొన్నారు.

# పంచముఖి హనుమాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**సూర్య మోపాల్**



నిజామాబాద్ నగరంలోని సాయినగర్ 3,లో గల పంచముఖి హనుమాన్ దేవాలయంలో,హనుమాన్ జయంతి ఉత్సావాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ సిందూరంతో స్వామి వారిని అలంకరించారు. హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు ఉదయాన్నే భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమాలు చేసుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం కిటకిట లాడింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించినారు.

# మాదిగ నూతన ఉపకులాల కార్యవర్గం ఎన్నిక

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లోని అంబేద్కర్ మాదిగ ఉపకులాల కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బక్కోళ్ల ప్రశాంత్ కుమార్, ఉపాధ్య క్షులుగా కొండ్లపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి వీరేంద్ర, ట్రెజరర్ గా కలిగోట మదన్, జాయింట్ సెక్రటరీగా నల్లూరికేతన్, కత్తి వీరేంద్ర, కల్చర్ అడ్వైజర్ గా నల్లూరి విజయ్, కాకి అఖిలేష్, క్రీడా కార్యదర్శిగా కాకి రాము, ఎర్రోళ్ల బాను ఎన్నుకున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. మాపై నమ్మకం ఉంచి ఇట్టి పదవులను ఇచ్చినందున అన్నివేళలా సహాయ సహకారాలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పోచారం

**సూర్య బాన్సువాడ**



హనుమాన్ జయంతి వేడుకలు బాన్సు వాడ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచవరం శ్రీనివాస్ రెడ్డి పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం, పాత బాన్సువాడ , దేశాయిపేట్ గ్రామంలోని హనుమాన్ మందిరాలలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచారం మాట్లాడుతూ శ్రీరామ భక్తుడైన ఆంజనేయుడు ధైర్యం, భక్తి, విశ్వాసం, సేవా తత్వానికి ప్రతిరూపమని, ప్రజలందరిపై ఆంజనేయుని అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. వర్ని మండలం బెల్యానాయక్ తాండాలో శివ పంచాయతన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భక్తుల కోలాహలం నడుమ హనుమాన్ శోభయాత్ర

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి నీ పుష్కరించుకుని హను మాన్ దేవాలయాలలో పండితుల మంత్రోచ్చారణతో ఆలయాలు మారూ మ్రోగ్యాయి ఈ సందర్భంగా హను మాన్ ఆలయాల వద్ద భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం పప్పు హనుమాన్ ఆలయం వద్దశోభాయాత్ర ను పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి, శ్రీరాముని విగ్రహాలకు అలంకరించారు . ఈ శోభాయత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలతో శోభాయాత్ర ను మొదలుపెట్టారు యువకులుఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి తిని పురస్కరించుకొని పప్పు హనుమాన్ టెంపుల్ వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలను వేద పండితులు ప్రణయ్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాధన వితరణ చేశారు అనంతరం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు హనుమాన్ జయంతి శోభాయాత్ర కొనసాగుతోంది. చుట్టుపక్కల గ్రామాల నుండి యువకులు కాషాయ ధారణ చేపట్టి ట్విట్టర్ చేస్తూ జెండాలను ఎగరవేస్తూ టాపా కాయలు, పేలుస్తూ సాతేల్లి బేస్ నుండి బయలుదేరిన శోభాయాత్ర 9 గంటలకు స్థానిక పెద్ద మజీద్ చౌరస్తా వద్దకు చేరుకుంది పెద్ద మసీద్ చౌరస్తా వద్ద వేలాది మంది యువకులు కాషాయ ధారణ చేసి డిజె సౌండ్ ల మధ్య నృత్యాలు చేస్తూ జై వీర హనువ ఈ కార్యక్రమంలో ప్రజలు పట్టణ ప్రజలు మరియు హిందూ ధార్మిక సంస్థలు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి సుంకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎస్సైలు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్, నాగిరెడ్డిపేట్ ఎస్సై, లింగంపేట ఎస్సై, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

# ఏర్గట్ల మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో గ్రామభివృద్ధి కమిటీ భవనం క్రింద జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం మండల శాఖ గ్రంధాలయం జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంకిరెడ్డి రాజిరెడ్డి శనివారం రోజు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతీ, యువకులకు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని పరీక్షల కోసం అన్ని రకాల బుక్స్, న్యూస్ పేపర్స్ ఫర్నిచర్,చైర్లతో పాటు అన్ని వసతులు ప్రభుత్వ జిల్లా గ్రంధాలయం తరపున కల్పిస్తామని కావున మండల గ్రామస్థాయి యూత్ సభ్యులు సద్వినియోగము



చేసుకోవాలని తెలిపారు.ఇంటి వద్ద చదవడం వీలుకాని యువతి,యువకులకు బుక్స్, మెటీరియల్స్ లేని వారికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ గ్రంథాలయం ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు తెరిచి ఉంటుందని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.

అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోల శివకుమార్ మాట్లాడుతూ ఈ గ్రంధాలయం కొరకు బాల్కొండ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కు అడగడం వలన ఆయన దీనికి ఎంతో చొరవ చూపి మన గ్రామానికి గ్రంథాలయం వచ్చేటట్లు ఎంతో కృషి చేశారని వారికి ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరెడ్డి, ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెంఢ్ల రాజారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండలంలోని అయ్యపల్లి గ్రామంలో శనివారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మకు ఘనంగా బోనాలు ఊరేగింపు తీశారు. గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు యజ్ఞం హోమం కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం సాయంత్రం ముదిరాజ్ కులస్తులు ఇంటికో బోనం అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధులగుండా పెద్దమ్మ ఆలయం వరకు ఊరికితీసి ఆలయం చుట్టూ ఐదుసార్లు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఆలయం వద్ద బోనాలను పెట్టి అమ్మవారికి ఒడి బియ్యము నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పిల్ల పాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దిరాములు, కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ముదిరాజ్ కులస్తులు మహిళలు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌదరి చెరువు తూము నిర్మాణానికి భూమి పూజ

### - నాణ్యత ప్రమాణాలతో తూమ్ నిర్మాణం చేపట్టాలి -ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శనివారం చౌదరి చెరువు తూము నిర్మాణానికి ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు.గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు తూము గండిపడి తూము తెగిపోయింది.అప్పటి నుండి చౌదరి చెరువు ఆయకట్ట కింది రైతులు వర్షాకాలంలో చౌదరి చెరువు నిండుకుండల నీళ్ల ఉన్నా ఆయకట్ట కింది రైతులు పంటలు వేసుకోకుండా నష్టపోతున్నారు. ఇట్టి విషయంలో గ్రామస్తులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఎమ్మెల్యే నూతన తూమ్ నిర్మాణానికి 37 లక్షల నిధులు మంజూరు చేశారు.దాంతో శనివారం నూతన చెరువు తూము నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా డిఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చౌదరి చెరువు తూమ్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి రమేష్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ,గ్రామ పెద్దలు మనిగిరి నాగరాజు, గ్రామస్తులు మాసుల కృష్ణమూర్తి,దాసరి శ్రీనివాస్, బంఢ రమేష్,వడ్ల రాజు తదితరులు ఉన్నారు.

## విగ్రహాల దాతకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో రామలక్ష్మణ విగ్రహాలతో పాటు హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురం రాజమౌళిని శనివారం ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సిఐ సంపత్ కుమార్ చెప్పారు. మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ ఆలయ వార్షికోత్స వాలలో భాగంగా శనివారం సాయంత్రం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ వార్షిక ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు బండి రాములు, సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### బీర్కూర్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన గజ్జలమ్మ జాతర

**సూర్య,బీర్కూర్.**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో మూడు రోజుల పాటు గజ్జలమ్మ జాతరను నిర్వహిస్తామని కమిటీ పేర్కొన్నారు. మొదటిరోజు రథోత్సవం ఊరేగి ంపు, ఎడ్లబండ్ల ప్రదర్శన, రెండ వ రోజు మండలంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి మల్లయోధులతో నిర్వహిం చేటు వంటి కుస్తీ పోటీలు, మూడవ రోజు జాతర నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ జాతరలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి దిగ్విజయం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు,సానేపు గంగారాం, యట వేరేశం,కిరణ్ తదితరులు ఉన్నారు.

### గుమ్మిర్యాల్లో ఘనంగా నిర్వహించిన పాటి హనుమాన్ జాతర

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల ంలోని గుమ్మిర్యాల గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే పాటి హనుమాన్ జాతరను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతరకు ముఖ్య అతిథిగా రేలారే రేలా గంగను ఆహ్వానించి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గంగను శాలువాతో సత్కరించి ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలో ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు హాజరై గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించి ఆనందం వ్యక్త పరిచారు.

## లింగంపల్లిలో ఎడ్లబండ్ల ప్రదర్శన

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు.శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని ఎడ్ల బండ్ల ప్రదర్శన హనుమాన్ ఆలయం చుట్టూ తిప్పారు.భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.నేడు హనుమాన్ మందిరం ప్రాంతంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆసక్తిగల మల్లయోధులు కుస్తీ పోటీలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భజ రంగ్దళ్ విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ హనుమాన్ శోభా యాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డా౹౹ పైడి ఎల్లారెడ్డి మాజీ ఎంపీ బీబీ పాటిల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల ఐక్యత మరింత అలాగే బలంగా ఉండాలని అలాగే ఈ శోభయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు హనుమంతుడు యొక్క వానర సేన లాగా ధర్మం కోసం పనిచేయాలని వారు ఈ సందర్భంగా మాట్లాడడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బిజెపి రూరల్ అధ్యక్షులు నర్సింలు ,ఎల్లారెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్ బజరంగ్దళ్ నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు సేవకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో హనుమాన్ ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో హనుమాన్ మాలధార స్వాములు , ఆంజనేయుని చిత్రపటాన్ని తలపై ఎత్తుకొని గ్రామంలో ప్రధాన వీధుల గుండా తిరిగారు జై హనుమాన్ నామస్మరణతో గ్రామంలోని ఆలయాలు మారుమోగాయి. ఆంజనేయస్వామి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లో గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామి భక్తులు, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**సూర్య మాక్లూర్**



మండలంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమత్ కవచహవనం పూజలు,యజ్ఞాలను నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బోర్గ మ్(కే)గ్రామంలో రాంనగర్ కాలనీలో ప్రెసిడెంట్ గడ్డం సాగర్ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్, సందీప్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందూ బంధువులు హనుమాన్ భక్తులు శనివారం సాయంత్రం హనుమాన్ శోభాయా త్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డిజె సప్పులతో హనుమాన్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో జంబి హనుమన్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు హనుమాన్ భక్తులు,బొల్లారం క్రాంతి కుమార్,పెద్ద శివయ్య,వేణు గౌడ్,వంశి, నాగరాజు, హనుమాన్ భక్తులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.